క్లుప్తంగా

పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: పట్టణంలోని నందలపాడులో మంగళవారం మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పెద్దారెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బెంగళూరు ఆస్పత్రిలో మృతి చెందిన షెక్షావలిని తాడిపత్రికి అంబులెన్స్‌లో తీసుకువస్తుండగా చెన్నేకొత్తపల్లి వద్ద ఆర్టీసీ బస్సును వెనుకనుంచి ఢీకొనడంతో అందులో ఉన్న షెక్షావలి భార్య షేక్ షకీల, అల్లుడు గౌస్ మహమ్మద్‌కు చనిపోగా డ్రైవర్ సురేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నివాళి



వైస్ ఎంపీపీ భర్త చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, నాయకులు

గుత్తి రూరల్: మండలంలోని వన్నేదొడ్డి, ఊబిచెర్ల గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులను మంగళవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. వన్నేదొడ్డి గ్రామానికి చెందిన ఎల్ఐసీ వెంకటేశ్వరరెడ్డి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. ఊబిచెర్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, వైస్ ఎంపీపీ నాగేశ్వరమ్మ భర్త లక్ష్మీనారాయణ అనారోగ్యంతో నెల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వైవీఆర్ వన్నేదొడ్డికి వెళ్లి వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించారు. అలాగే ఊబిచెర్లకు వెళ్లి లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ చిదంబరి, నాయకులు రామరంగారెడ్డి, క్రషర్ మధు, మల్లయ్యయాదవ్, బేడల వెంకట్రాముడు, నారాయణస్వామి, గురుప్రసాద్‌యాదవ్, జగదీష్, రవి, వెంకట్రామిరెడ్డి, దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ వరదరాజులు, మల్లికార్జున పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న గేట్స్ యాజమాన్యం

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు 15 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బెంగుళూరుకు చెందిన జేఎల్‌సీ కంపెనీ ప్రతినిధులు మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్, ఎంసీఏ చదువుతున్న 15 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారు కంపెనీలో జావా ఫుల్ స్టాక్ డెవలపర్స్‌గా పని చేస్తారు. వార్షిక వేతనం ఒక్కొక్కరికి రూ. 3.5 లక్షలు ఇవ్వనున్నట్లు కంపెనీ ప్రతినిధులు సూఫియాన్, షాహిద్‌లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను గేట్స్ ఎండీ రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తన్వీర్ తదితరులు అభినందించారు.

ఆలయంలో 23న వేలం

తాడిపత్రిటౌన్: మండలంలోని గంగాదేవిపల్లి సమీపంలోని గంగాభవానీ ఆలయంలో ఈనెల 23న వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ సుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ఆవరణలో హోటల్ నిర్వహణ, టెంకాయల విక్రయం, తలనీలాల పోగుచేసుకోవడం, వసతిగదుల నిర్వహణ హక్కుకు వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.20 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

ముందస్తు హోలీ వేడుకలు



వేడుకలను ప్రారంభిస్తున్న డీఆర్‌ఎం సతీమణి అంజనీసింగ్

గుంతకల్లు: స్థానిక రైల్వే క్లబ్‌లో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనేజేషన్ ఆధ్వర్యంలో ముందస్తు హోలీ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. వెల్ఫేర్ ఆర్గనేజేషన్ గుంతకల్లు డివిజన్ అధ్యక్షురాలు, డీఆర్‌ఎం సతీమణి అంజనీసింగ్, ఉపాధ్యక్షురాలు ఐ.సునీత, వివిధ విభాగాల అధికారుల కుటుంబ సభ్యులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సినిమా పాటలకు డాన్స్‌లు వేస్తూ సందడి చేశారు.

జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం



గుత్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



ఆత్మీయ సమావేశానికి హాజరైన ముస్లింలు

- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి: సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్లో మంగళవారం ముస్లిం మైనార్టీ ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలకు సీఎం జగన్ రాజకీయంగా పెద్ద పీట వేశారన్నారు. ఏ పార్టీ ఇవ్వనన్ని ఎమ్మెల్యే సీట్లను వైఎస్సార్‌సీపీ ఇచ్చిందన్నారు. ఈ సారి ఏకంగా ఏడుగురు మైనార్టీలకు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారన్నారు. ముజావర్లు, మౌజాన్‌లకు గౌరవ వేతనం ఇస్తున్నామన్నారు. మసీదులు, దర్గాలు, కబరాస్తాన్‌ల నిర్మాణం, మరమ్మతులకు నిధులు మంజూరు చేశామన్నారు. భవిష్యత్‌లో కూడా మైనార్టీలకు ఇంకా అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలు ప్రవేశ పెడతామన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. మైనార్టీలంటే వైఎస్సార్ కుటుంబానికి ప్రాణమన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని ఆదరించాలన్నారు. వైఎస్ జగన్ మైనార్టీల పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు కోనా మురళీధర్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్ యాదవ్, పట్ట ణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సు భాష్‌రెడ్డి, కౌన్సిలర్లు న జీర్, ఫరూక్, కేవీ రమణ, వా ల్మీకి శివ, ఖాజా ఖాన్, నరేష్, వరదరాజులు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు జీఎం బాషా, కటిక ఖురేషి అన్వర్, నూర్ నాయక్, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, రాజ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

పామిడి: సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక మంజు టాకీస్‌లో భావసార క్షత్రియులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు గుంతకల్లు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వై.భీమ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యతనిచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మోసపూరిత హామీలిచ్చే టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయనకు వంతపాడుతున్న ప్యాకేజీ దత్తపుత్రుడు పవన్, వారు జతకట్టిన కమలం పార్టీ మోసపూరిత స్వార్థ రాజకీయాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సీఎం అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసికెళ్లి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ భారీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈసందర్భంగా భావసార క్షత్రియ సమాజ్ నుంచి ఎమ్మెల్యే వైవీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ కన్వీనర్ జోజో డే కుమార్, ఎంపీపీ భోగతి మురళీమోహన్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దత్తు, సునీల్‌రెడ్డి, భావసార క్షత్రియసమాజ్ నాయకులు, జీ రాజశేఖర్‌రావు, శ్రీనివాసరావు, పీసే జయరాంరావు, రఘువీర్, సందీప్, ముకుంద, హరి బిషన్ తదితరులు పాల్గొన్నారు.



పామిడిలో మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



ఆత్మీయ సమావేశానికి హాజరైన భావసార క్షత్రియులు

టీడీపీ సీనియర్ నేత పీవీ రమణతో ఎమ్మెల్యే భేటీ

గుత్తి ఆర్ఎస్‌కు చెందిన టీడీపీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్, పారిశ్రామికవేత్త పీవీ రమణతో మంగళవారం గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. సుమారు గంట పాటు పలు విషయాలపై ఇద్దరూ చర్చించారు. ఇందుకు పీవీ రమణ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పథకాలే విజయ సోపానాలు



గాయత్రీ కాలనీలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ మోహన్‌రెడ్డిని పేదల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సోపానాలని శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు అన్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని రామిరెడ్డి కాలనీ, గాయత్రీ కాలనీ, హమాలీ కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ఆయన పర్యటించారు. కాలనీల్లో ఉన్న ప్రజలను పలకరిస్తూ సీఎం వైఎస్ జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలను వివరించారు. ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థికి ఆయా కాలనీ వాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి టపాసులు పేలుస్తూ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన నన్ను శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారన్నారు. ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడంతోపాటుఅందరికీ అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.

పెద్దమ్మ గుడి గోడ నిర్మాణానికి సహాయం

హమాలీ కాలనీలో ఉన్న పెద్దమ్మ గుడి ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి సహకారంతో మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రూ. 2 లక్షలను విరాళంగా అందజేశారు. ఎమ్మెల్యే దంపతులు, ఆలూరు రమణారెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచులు పార్వతి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ రామగోపాల్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, ఎంపీటీసీలు సుజాత, శివారెడ్డి, బుల్లే రాజా, ఎస్టీసెల్ కన్వీనర్ సాకే లక్ష్మీనారాయణ, లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, చికెన్ నారాయణస్వామి, రంగా, అంజి, లచ్చి, పుల్లయ్య, సూరి, రామ్మోహన్‌రెడ్డి, సాయి, నాగరాజు, రాజారెడ్డి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రామిరెడ్డి కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

22న హుండీ కానుకల లెక్కింపు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని కోదండరామస్వామి ఆలయం, తిమ్మనచెర్లలోని రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో హుండీ కానుకలను ఈ నెల 22న ఉదయం 9 గంటలను లెక్కించనున్నట్లు ఈఓ మఠం మల్లికార్జున మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేవదాయశాఖ జిల్లా అధికారులు, అర్చకుల సమక్షంలో హుండీ కానుకలను లెక్కిస్తామన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులందరకీ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మరోసారి సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, కాలనీ ఇన్‌చార్జ్ ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రభాకర్, ఆనంద్, రాజారెడ్డి, కుళ్ళాయప్ప, ప్రణయ్‌కుమార్‌రెడ్డి, వరప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తాతార్యారూఢస్వామి తిరునాల

- రేపు పుష్ప రథోత్సవం
- 22న పరుష

గార్లదిన్నె: మండలంలోని మర్తాడులో బుధవారం తాతార్యారూఢ స్వామి తిరునాల ప్రారంభమవుతుందని ఆలయ ధర్మకర్త ఆదినారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాతార్యారూఢస్వామి జీవ సమాధి కావడంతో ఏటా ఫాల్గుణ మాసం శుద్ధ ద్వాదశి రోజున గ్రామస్తుల ఆధ్వర్యంలో తిరునాల నిర్వ హించడం ఆనవాయితీ అన్నారు. ఇందులో భాగంగా మొదటి స్వామికి ధ్వజారోహ ణం, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తామన్నారు. గురువారం గంగపూజ, కలశ స్థాపన, రుద్రయజ్ఞం స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ, సహస్ర బిల్వార్చన, రాత్రి 10 గంటలకు స్వా మి పుష్ప రథోత్సవం ఉంటుందన్నారు. భక్తుల సౌకార్యర్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

కారు బోల్తా.. ఇద్దరికి గాయాలు

గుత్తి రూరల్: మండలంలోని జక్కలచెరువు గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం కారు అదుపు తప్పి బోల్తా పడి ఇద్దరు యువకులు గాయపడ్డారు. వివరాలు.. జక్కలచెరువు గ్రామానికి చెందిన యువకులు సురేష్, సంజీవ కారులో గుత్తి పట్టణానికి బయలుదేరారు. గ్రామ శివారులో జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో కారులో ఉన్న సురేష్, సంజీవ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వారిని గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

కారు ఢీకొని బాలుడికి గాయాలు

గుత్తి రూరల్: మండలంలోని ఇసురాళ్లపల్లిలో మంగళవారం కారు ఢీకొని మోక్షన్ అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల మేరకు.. శివయ్య కుమారుడు మోక్షన్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. ఉదయం పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చి కారు ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మోక్షన్‌ని వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి కుడి కాలు విరగడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం అనంతపురానికి తరలించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్ట్

తాడిపత్రి అర్బన్: పట్టణంలో పేకాటాడుతున్న ఏడుగురిని అర్బన్ పోలీసులు అరెస్టు చేశారు. అర్బన్ సీఐ మురళీకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. మంగళవారం పట్టణంలోని వాటర్‌వర్క్స్ రోడ్డులోని ఖాళీ ప్రదేశంలో పేకాటాడుతున్న సమాచారం అందుకున్న సీఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న శశిధర్‌రెడ్డి, మహబుబ్‌బాషా, రవినాథ్‌రెడ్డి, నాగరాజు, రామసుధాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.45,760 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

టీడీపీ హామీలు నమ్మి మోసపోవద్దు



పాతకోటలో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కోమలి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే

- ప్రచారంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: టీడీపీ అమలు కానీ హామీలు, అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే పెద్దారెడ్డి సూచించారు. పట్టణంలోని పాతకోటలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తాడిపత్రి నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే నవరత్నాలు అమలవుతామన్నారు. అధికారం కోసం టీడీపీ నేతలు పలుపాట్లు పడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. తాడిపత్రి పట్టణంలో ప్రశాంతంగా ప్రజలు ఉండటానికి కారణం తాను అనుసరించిన శాంతి మంత్రమేనన్నారు.పట్టణంలో మట్కా, పేకాటను నిర్మూలించేందుకు పోలీసులకు స్వేచ్ఛ ఇచ్చామన్నారు. అరాచక శక్తులను నియంత్రించామన్నారు. ప్రజల వద్దకు పాలనను అందించామన్నారు. ప్రచారంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడి, నాయకులు అంబటి రాఘవ, వరదయ్య, బాబు, ప్రసాద్, రఫీ, శివారెడ్డి, డీవీకుమార్, బషీర్, లక్ష్మీరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామ స్వరాజ్యం

తాడిపత్రిటౌన్: గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద పోలమడ, చిన్నపోలమడ, కోమలి గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పి గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చారన్నారు. ఈ రోజు అధికారులు ప్రజల ఇళ్ల వద్దకే వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరపై ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామస్తులందరినీ సమన్వయం చేసుకుని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, ఆలూరు రామేశ్వ రెడ్డి, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, ఓబులరెడ్డి, పుల్లారెడ్డి, పెద్దిరెడ్డి, రమణారెడ్డి, చంద్రలోకరెడ్డి, వెంకటనారాయణ, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, నాగరాజు, రాము, శ్రీను, వేణుగోపాల్‌రెడ్డి , అంకాలు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు సద్వినియోగం చేసుకోండి

పెద్దపప్పూరు: ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య సూచించారు. మంగళవారం మండలంలోని గార్లదిన్నె, బొందులదిన్నె, చెర్లోపల్లి, పెద్ద ఎక్కలూరు, చిన్న ఎక్కలూరు, దేవునిఉప్పలపాడు తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను పరిలించడంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా స్వంత నిర్ణయం తీసుకోకుండా పోలీసుల దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శరత్‌చంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గుంతకల్లుటౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ పి.వెంకటరమణయ్య పరిశీలించారు. మంగళవారం ఉదయం పోర్టర్స్‌లైన్ మున్సిపల్ స్కూల్‌లో గల పోలింగ్ కేంద్రంతో పాటు సమీపంలోని వాటిని పరిశీలించి కనీస వసతుల కల్పనకు సత్వరమే చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

సాయుధ దళాల కవాతు

పుట్లూరు: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సీఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి ఆధ్వర్యంలో సాయుధ దళాలు కవాతు నిర్వహించాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వారు వివరించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. శనగలగూడూరు, పుట్లూరు, కడవకల్లు తదితర గ్రామాల్లో కవాతు నిర్వహించారు.



పుట్లూరులో కవాతు నిర్వహిస్తున్న సాయుధ దళాలు

సంక్షిప్త సమాచారం

ఎన్నికల నియమావళి అమలు చేయాలి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమల చేయాలని ఎన్నికల అధికారి వెంకటలక్ష్మి సూచించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మండల అధికారులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీలు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ రాజకీయ పార్టీల బ్యానర్లు, జెండాలు, పోస్టర్లు, స్టిక్కర్లు, ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలన్నారు.

ఘర్షణలకు దూరంగా ఉండండి

శింగనమల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం శింగనమల మండలంలో సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసుల కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఘర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఘర్షణలకు పాల్పబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని శింగనమల, సలకంచెరువు, తరిమెల గ్రామాల్లో పోలీసులు కవాత్తు నిర్వహించారు.

మట్టి టిప్పర్ల సీజ్

గార్లదిన్నె: మండలంలోని కోటంకలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ మాట్లాడుతూ కోటంక గ్రామం సమీపంలోని క్వారీ నుంచి అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసి టిప్పర్లను భూగర్భ వనరుల శాఖ అధికారులకు అప్పగించామన్నారు. అనుమతి లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

మద్యం విక్రేత అరెస్టు

తాడిపత్రి అర్బన్: మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్న శశిధర్‌రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలసి అతడి ఇంటిపై దాడి చేశామన్నారు. అతని వద్ద నుంచి తొమ్మిది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు తాగునీటి సౌకర్యం

యాడికి: పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల దాహార్తిని తీరుస్తున్న మండల విలేఖరుల సంఘం సభ్యులు అభినందనీయులని ఎంఈఓ కాశెప్ప అన్నారు. రెండు రోజులుగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని ఏ.బీ, వాగ్దేవి హైస్కూల్, ప్యారడైజ్ స్కూల్‌లోని పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్న 1,030 మందికి మండల విలేఖరుల సంఘం సభ్యులు రోజూ నీరు అందిస్తున్నారన్నారు. వారి సేవను చీఫ్‌లు, డీఓలు కొనియాడారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 21, 22వ వార్డుల్లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్యపై ఆరా తీశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సచివాలయ ఉద్యోగులు, వాటర్ వర్క్స్ సిబ్బందిని ఆదేశించారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

గుంతకల్లు రూరల్: విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని శంకరానంద గిరీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేసీ హరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, విజయవాడ నాంది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో వారం రోజుల పాటు ట్యాలీ, సాఫ్ట్ స్కిల్స్, జీఎస్టీపై శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంగళవారం కళాశాలలో ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

వరి గడ్డి దగ్ధం

శింగనమల: మండలంలోని చక్రాయిపేట వద్ద మంగళవారం వరి గడ్డి తీసుకెళ్తున్న లారీ అగ్ని ప్రమాదానికి గురైందని పోలీసులు తెలిపారు. వరిగడ్డితో గుడివాడ నుంచి అనంతపురానికి వస్తున్న లారీకి నిప్పంటుకుందన్నారు. సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేక ఎవరైనా నిప్పంటించారా? అనేది తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి బైక్‌లో వచ్చి నిప్పంటించినట్లు డ్రైవరు సురేష్ అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఫైర్ ఇంజన్ వచ్చే లోపు లారీలోని వరి గడ్డి కాలిపోయిందన్నారు. ఫైర్ అధికారులు కాలిపోతున్న లారీకి అంటుకున్న మంటలను ఆర్పివేశారన్నారు. ఘటనపై విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు డ్రైవర్ తెలిపారు.